Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# దేవర శిల కథలు – ఇతివృత్తం

బాపన శివమ్మ

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి,

అన్నమయ్య జిల్లా.

**పరిచయం** :- సాహిత్యం లోని వివిధ రకాల ప్రక్రియలలో కథ ఒకటి. ఇది నిజానిజాలతో కూడి ఉంటుంది. సాహిత్య పరిణామ క్రమంలో కథా ప్రాధాన్యత అంతా ఇంత అని చెప్పడానికి వీలు లేనిది. దేశాల వారీగా, ప్రాంతాలవారీగా కథ రూపాంతరం చెందుతూ ప్రాంతీయ స్థితిగతుల నేపథ్యంతో కథలు రావడం ప్రారంభమైంది. బ్రౌన్ నిఘంటువు ప్రకారం కథ అనగా " కొంత సత్యాంశంతో కూడిన కల్పిత గద్య గ్రంథం "అని అర్థం. తెలుగులో కొత్త కథ పుట్టి దాదాపు నూరు సంవత్సరాలయింది. ఈ నూరేళ్లలో దాదాపు లక్షకు పైగా కథలు రచించబడినట్లు ఒక అంచనా. ఈ కథలు ఎక్కువగా దిన, వార, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. కొన్ని కథలు ప్రత్యేకంగా కథా సంకలనాలుగా ముద్రించబడ్డాయి. కారణం ఇతర సాహిత్య ప్రక్రియలతో పోల్చి చూస్తే కథకి ఆదరణ ఎక్కువ.

**నేపథ్యం**:- ఇతివృత్తం లేదా వస్తువు అనేది కథను ఆసక్తికరంగా మరియు ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన ఒక ప్రాథమిక అంశం. కథను నడిపించేది వస్తువు. పాఠకులను ఆకట్టుకునేది వస్తువు. సమాజానికి దిశా నిర్దేశం చేసేది వస్తువు. అందుకే మానవ జీవితంలో కథ ఒక భాగమైంది. "ఏ రకమైన సృజనాత్మక కృషికైనా ముందు ముడి సరుకు సిద్ధంగా పెట్టుకోవాలి. దానిని ప్రాసెస్ చేసుకొని నగిషీలు దిద్దుకుంటే గాని మనకు కావలసిన స్వరూపం ఏర్పడదు. ఈ ముడి సరుకునే సాహిత్య పరి భాషలో వస్తువు లేదా ఇతివృత్తం "అంటారని పోరంకి దక్షిణామూర్తి పేర్కొన్నారు. కథ కల్పితం నిజజీవితంలోని ఏదో ఒక సంఘటన గ్రహించి దాని చుట్టూ కొన్ని కల్పిత సంఘటనలు అల్లుతూ చేసే రచన. ముగింపు మన ఊహకు అందకుండా ఉండాలి. అలాగే పాఠకునికి మంచి ప్రేరణను కలిగించాలి. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రతనాల సీమగా ప్రసిద్ధికెక్కిన రాయలసీమ నేడు రాళ్ళసీమగా, కరువు సీమగా పేరుగాంచింది. ఆ రాయలసీమలోని పేదల దీనమైన జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపించిన కథా సంకలనం "దేవరశిల" కథలు. దీనిలో 12

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కథలు ఉన్నాయి. వేంపల్లి గంగాధర్ గారికి సీమలో పుట్టి పెరగడం వలన మరియు సీమ ప్రజల జీవితాలతో ప్రత్యక్ష పరోక్ష అనుభవం ఉన్నందువలన ఈ కథలు ఎంతో ప్రత్యేకమైన కథలుగా రూపుదిద్దుకున్నాయి. ప్రతి కథలోనూ ఒక భాదామయ జీవితం కనిపిస్తుంది. కడప జిల్లాలోని గ్రామాలు ఈ కథలకు వేదికలు. వర్షాభావం నీటి ఎద్దడి కరువు ఫ్యాక్షన్ హత్యలు రైతుల ఆక్రందనలు ధనికస్వాముల దుర్మార్గాలు అధికారుల దౌర్జన్యాలు రాజకీయాలు మూఢనమ్మకాలు వంటి అంశాలను ఇతివృత్తాలుగా స్వీకరించి దేవరశిల కథలు రచించారు.

**తూరుపు కొమ్మలు** :- సమాజంలోని అమానవీయ మూఢనమ్మకాలు, నరబలి అనే అంశాలను ఇతివృత్తంగా స్వీకరించి ఈ కథను రచించారు. నాగులయ్య లక్ష్మమ్మల కూతురు అమ్ములు. బాగా చదువుతుంది. ఒకరోజు అమ్ములు సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఊరంతా కలిసి దాదాపు 30 గ్రామాలు వెతికారు. అనుమానం వచ్చిన వాళ్ళందరినీ నిలదీశారు. అయినా అమ్ములు ఆచూకీ లభించలేదు. వారం రోజులు గడిచిపోయింది. ఒకరోజు సీనయ్య వచ్చి నాగులయ్యను పెన్నా నది ప్రాజెక్టు పనికి తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం అన్నం తినేటప్పుడు ఒక పాత గుడ్డ కింద వేసుకుని కూర్చున్నాడు నాగులయ్య. అది ఎక్కడో చూసినట్లు అనిపించింది. పని ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్ళేటప్పుడు ఎవరో " మంచి ముహూర్తం చూసి శంకుస్థాపన రోజు రాత్రి నరబలి ఇచ్చి ప్రాజెక్టు ప్రారంభించినారట " నాగులయ్య చెవిన పడ్డాయి. అంతే జరిగిందంతా నాగులయ్యకు కన్నుల ముందు కదలాడింది. వెంటనే అమ్ములు అని గట్టిగా కేక వేసి లారీ దిగి ప్రాజెక్టు పని దగ్గరికి వెళ్లి ఎంత వెతికినా ఆ గుడ్డ ముక్క దొరకలేదు. శిలాఫలకం దగ్గరే కుప్పకూలిపోయాడు. ఇప్పుడు ఆ శిలాఫలకం నాగులయ్యకు అమ్ములుకు కట్టిన సమాధి లాగా కనిపిస్తుంది. అంతా తెలిసిన ఏమీ చేయలేని నిస్సహాయుడు నాగులయ్య. అతని బాధ వర్ణనాతీతం. ప్రతి రాత్రి గంగమ్మ గుడి దగ్గర చింత చెట్టు తూరుపు కొమ్మలపైకి పున్నమి వెన్నెల వచ్చి వాలుతుంది. ఊయల్ని మోస్తున్న తూరుపు కొమ్మలు కూడా లయబద్ధంగా కదులుతూ ఉన్నాయి.

**నేల దిగని ఊడ** :- ఎద్దుల కాళ్లకు నాడాలు కొడుతూ జీవనం సాగించే వారి జీవితమే ఈ కథలోని ఇతివృత్తం. మాబూ నిజాం గుర్రపు శాలలో గుర్రాలకు నాడాలు కొట్టే పని చేస్తూ ఉండేవాడు. ఊరికి వచ్చినప్పుడల్లా మనవడు పీరాకు ఆ పనిని బాగా నేర్పించాడు. కూటికోసం కోటి విద్యలు అన్నట్లు పీరా కొలిమి పనితో పాటు మాబూ నేర్పించిన పనిని కూడా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొడుకు మస్తాన్ కూడా కొలిమి పని బాగా చేసి డబ్బు సంపాదించుకొని కువైట్ వెళ్లాలనే ఆలోచనలో ఉన్నాడు. మస్తాన్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కువైట్ కి వెళితే తన కుటుంబ బాధ్యతలన్నీ నెరవేరుతాయని పీరా భావించాడు. ఇతనికి కొలిమి నేర్పిన రహస్యం వేడిలోనే వంచుకోవాలి, పని దొరికినప్పుడే సంపాదించుకోవాలి. ఈ మాటలను పీరా బాగా ఆచరిస్తాడు. ఒకరోజు పులివెందుల ఎద్దుల సంతలో ఎద్దుల కాళ్లకు నాడాల కొడుతూ ఉండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి మీ కొడుకు మస్తాను రైలు పట్టాలకేసే ఇనుప పలకలు దొంగతనంగా తీసుకొని పోయి కొలిమిలో రైతులకు అవసరమైన సామాన్లతో పాటు,వేట కొడవలి లాంటి ఆయుధాలను తయారు చేస్తున్నాడు. మొన్న జరిగిన ఫ్యాక్షన్ హత్యలో దొరికిన ఆయుధాలన్నీ మీ వాడే తయారు చేసి ఇచ్చాడని తేలింది. ప్రస్తుతం మీ కొడుకు పరారీలో ఉన్నాడు. కాబట్టి నువ్వు స్టేషనికి రావాలని గట్టిగా అరుస్తున్న సమయంలో పీరా చివరి నాడ ఎద్దు కాలికి కొట్టబోయాడు.వేటు తప్పి అది ఎద్దు గిట్టలో కాకుండా పీరా బొటన వేలు మధ్యలో దిగింది. నేలకు దిగి చెట్టుకు ఆసరాగా నిలవాల్సిన మర్రిచెట్టు ఊడ మధ్యలోనే ఎండిపోయినట్లు తన కుటుంబ బాధ్యతలను నెరవేర్చడంలో తనకు ఆసరాగా ఉంటాడనుకుని ఎన్నో ఆశలతో నిర్మించుకున్న తన జీవిత సౌధం కళ్ళెదుటే కూలిపోయినట్లయింది.

**నెత్తుటి మాన్యం** :- యురేనియం గనుల కోసం గ్రామాలను ఖాళీ చేయించే ప్రభుత్వ విధానమే ఈ కథలో ఇతివృత్తం. పన్నెండు ఎకరాల పొలం రైతు శరభయ్య. వ్యవసాయాన్ని నమ్ముకుని బతికే కుటుంబం. వీరుడైన సగిలేటి నరసింహుడి స్మృతికి విరాళంగా వచ్చిన నెత్తుటి మాన్యం భూమి ఇప్పుడు యురేనియం పోటు తగిలి విలవిలలాడుతోంది. ఈ ప్రాంతంలో యురేనియం ఖనిజం పడింది కాబట్టి ఈ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీని నుండి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే, ఎంపీ ని కలిసినా ప్రయోజనం లేకుండా పోయింది. అందరూ కలసి కుల నాయకుడిని కలిస్తే ఉపయోగం ఉంటుందని భావించి శరభయ్య మరో నలుగురు ఒక అర్జీ రాసుకుని కుల సంఘ నాయకుడైన పద్మాకర్ ను కలవడానికి హైదరాబాదుకు చేరుకున్నారు. ఇంటిలో ఎవరిని కలవరనీ కుల సభల్లో మాత్రమే కలుస్తాడని తెలుసుకుని, కుల సభ జరిగే చోటికి చేరుకున్నారు. ఉపన్యాసం మాత్రమే చాలా గొప్పగా ఉందని అది ఆచరణలో లేదని శరభయ్యకు అర్థమైపోయింది. వివక్ష ఎక్కడో లేదు కుల నిర్మూలన చేయాలని పోరాటం చేసే నాయకుల్లోనే ఉందని తెలుసుకున్నాడు. వీళ్ళు చేసే పోరాటం కుల నిర్మూలనకా? లేక రాజకీయ పదవుల కోసమా? అనుకుంటూ అర్జీని చింపి ఇంకెప్పుడూ కుల సంఘ నాయకులను నమ్మకూడదనే నిర్ణయానికి వచ్చి, తిరిగి ఊరికి చేరుకున్నాడు. ఎలాగైనా తమ ఊరిని కాపాడుకోవాలని ఒక ఉత్తరంలో అదేందో యురేనియం. అది మానేల్లలోనే ఎందుకు పడిందో.. మాకు శాపమైంది. నమ్ముకున్న మా నేలతల్లిని గుంజుకో నమ్ముకున్న మా నేలతల్లిని గుంజుకోగాకండి. మీరు 'యురేనియం' అంటే మాకు 'ఉరేనియం' అనిపిస్తా ఉండాది. అని ప్రభుత్వ అధికారులకు ఉత్తరంలో రాసిపెట్టి ఉరి వేసుకుని మరణించాడు శరభయ్య. స్థానిక ప్రజల నిరసన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వల్ల, రాబోయే ఎన్నికల దృష్ట్యా అక్కడ యురేనియం ప్రాజెక్టును రాజకీయ నాయకులు వ్యతిరేకించారు. ఆ తర్వాత ఎప్పుడు ప్రభుత్వం అక్కడ యురేనియం అనే మాటే ఎత్తలేదు.

**వానరాయుడి పాట**:- మనిషి పాటించాల్సిన ప్రాకృతిక నైతిక విలువలే ఈ కథలోని ఇతివృత్తం. కథలో నాయకుడు కాటమరాయుడు. ఏనుగు కొండ చుట్టూ ఉన్న భూమిలో పంటలు పండిస్తుంటాడు. అతని పాట వింటే చాలు ఎక్కడెక్కడో ఉన్న నల్లని మేఘాలు తరలివచ్చి అతని కంటపై వానగా కురిసి పంట పండేలా చేస్తా యి. అందుకే అందరూ అతనిని ఆత్మీయంగా వాన రాయుడు అని పిలుస్తారు. పడమటి దేశాన్ని పాలించే రాజు హిరణ్యుడు తన రాజ్యం కరువుతో అల్లాడిపోతుందని గ్రహించాడు. తిరిగి రాజ్యానికి వెళుతూ ఉండగా ఒక నల్లని మేఘం కదిలి వెళుతూ కనిపించింది. దానిని వెంటడిస్తూ వెళ్లిన రాజు వాన రాయుడు గురించి తెలుసుకుంటాడు. వెంటనే తన సైన్యాన్ని పంపి వానరాయు వెంటనే తన సైన్యాన్ని పంపి వానరాయుని బంధించిడిని బంధించి తన రాజ్యానికి తీసుకుని వచ్చి, తన పాట ద్వారా రాజ్యంలో వాన కురిపించమని అడుగుతాడు. పానరాయుడు అతి తన వల్ల కాదని చెప్పాడు. ఎందుకు అని రాజు ప్రశ్నించగా మా తాత తాను పండించిన అంటను సృష్టిలోని అన్ని జీవరాసులకు పంచేవాడు. దీనిని ప్రకృతి గుర్తించింది. నేను మా తాత నేర్పిన న్యాయాన్ని మాత్రమే అనుసరిస్తున్నాను అని చెప్పాడు. మీరు పాటించి చూడండి. కానీ ఇక్కడ మానవత్వం లేదు. పాపాలు, మోసాలు, అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయి. ఇలాంటి వారికి ప్రకృతి సహకరించదు. కావున మీరు న్యాయాన్ని పాటించండి. అప్పుడు ప్రకృతి సహకరిస్తుందని చెప్పాడు. రాజాజ్ఞను ధిక్కరించాడనే నేరానికి రాజు మూర్ఖంగా వానరాయుడికి మరణశిక్ష విధించాడు. అప్పటినుండి వాన రాయుడి పాట ఆగిపోయింది. రాజు చేసిన అన్యాయానికి మేఘం శాపనార్థాలు పెట్టింది. వాన రాయుడి పాట కోసం ఎదురు చూస్తూనే ఉంది.

**కొయ్య బొమ్మలు**:- ఎర్రచందనం కొయ్యతో బొమ్మలు చేసుకునే వారి జీవితాలను ఇతివృత్తంగా తీసుకొని ఈ కథ రచించబడింది. శెట్టి పల్లె గ్రామం అడవికానుకుని ఉంటుంది. కొయ్య బొమ్మలు తయారు చేసే కళాకారులు అక్కడే పుట్టి పెరిగారు. కొయ్య లోపల నుంచి బొమ్మని వెలికితీయడం ఒక సాహస కళ. వెంకటేశ్వరుడు, వినాయకుడు, కృష్ణుడు, మహావిష్ణువు, హనుమంతుడు, శివపార్వతులు, దశావతారాలు, లక్ష్మీ సరస్వతులు ఇలా ఎన్నో రకాల దేవుళ్ళు దేవతల బొమ్మలు తయారుచేస్తూ ఉన్నారు. అడవి తల్లినే నమ్ముకుని ఆ కళాకారులు జీవనం సాగిస్తున్నారు. ఈ బొమ్మలను ఎర్రచందనం కొయ్యతో తయారు చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ జైలు పాలు అవుతున్నారు. ఎమ్మెల్యే ఎంపీల

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బంధువులకు ఎర్రచందనం స్మగ్లింగ్ ఒక లాభసాటి వ్యాపారమే, కానీ అడవి తల్లినే నమ్ముకుని బ్రతుకుతున్న శెట్టిపల్లి కళాకారులకు మాత్రం అడవుల్లో దొరికే ఎలాంటి వనరుల పైన హక్కు లేదు. వారిని అడవి నుండి వేరు చేసి అక్కడి వనరులపై వారి హక్కును ఎవరు లాక్కుంటున్నారో వారికే తెలియడం లేదు. ఎర్రచందనం కొట్టినందుకు నాగులను జైల్లో పెట్టి కొట్టారు పోలీసులు. ఆ కొయ్యతో బొమ్మలు తయారు చేసే మునిస్వామిని జైల్లో పెట్టి హింసించి, అవమానించారు. అయితే ఇతర దేశాల నాయకులు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు వారికి బహుమతిగా ఇవ్వడానికి మన అధికారులు శెట్టి పల్లె కళాకారుల నుండి మంచి ఎర్రచందనం కొయ్య బొమ్మలు తీసుకెళ్తారు. అధికారులకు అవసరమైనప్పుడు అడిగి మరీ కొయ్య బొమ్మలు తీసుకెళ్లినప్పుడు తప్పు కానిది వాళ్ల జీవనోపాధి అయిన ఎర్ర కొయ్య బొమ్మల తయారీ తప్పెలా అవుతుందో ఎంత ఆలోచించినా వారికి అర్థం కావడం లేదు. పోలీసులు, ఫారెస్ట్ అధికారులు పెట్టే హింసలు భరించలేక ఇప్పటికే ఎంతోమంది వేరే పనుల కోసం టౌనుకు వలస వెళ్లిపోయారు. అందుకే తన పట్ల తను నమ్ముకున్న కళ పట్ల మునుస్వామికి అసహ్యమేస్తోంది. తనని,తన వారిని ఏ దేవుడు కనికరించలేదు ఎందుకు? అనే రకరకాల ఆలోచనలు మునస్వామిని చుట్టుముట్టాయి. ప్రాణము లేని ఎర్ర కొయ్య బొమ్మలను తయారు చేసే ప్రాణమున్న కొయ్య బొమ్మలు బతకడానికి నమ్ముకున్న కళను విడిచిపెట్టి పొట్ట చేత పట్టుకొని బ్రతుకు తెరువు వెతుక్కుంటూ అడవిని వదిలి టవును వైపుకు తరలిపోతున్నారు.

**అంజన సిద్ధుడు** :- వేద కాలం నుండి వస్తున్న ఒక పురాతన పద్ధతి అయిన 'అంజనం' ఈ కథలోని వస్తువు. పక్కీరయ్య అనే అంజనం వేసే పెద్దాయన ఉండేవాడు. ఆయన అంటే అందరికీ గౌరవం, భక్తి. మంత్ర తంత్రాలతో దెయ్యాలను వదిలించడం, కనిపించకుండా పోయిన వాటిని అంజనం వేసి తెలుసుకొని చెప్పడం చేస్తుండేవాడు. చుట్టుపక్కల పల్లెల నుండి జనం ఎప్పుడూ అంజనం పల్లెకు వచ్చి తమ కష్టాలను పెద్దాయనకు చెప్పుకొని వాటిని పోగొట్టుకొని ఆనందంగా వెనక్కి వెళ్ళేవాళ్ళు. ఇతనికి సిద్ధులయ్య తిరుమలయ్య అనే ఇద్దరు శిష్యులు ఉండేవారు. వారికి తనకు తెలిసిన విద్యలన్నీ నేర్పించాడు. ఆ విద్యలను కేవలం మంచి చేయడానికి వాడాలని చెప్పాడు. నేను ఆచరించాను మీరు ఆచరించండి అని చెప్పి పక్కీరయ్య మరణించాడు. అప్పటినుండి సిద్దులయ్య మంత్రాలు చదువుతుంటే తిరుమలయ్య అంజనంలో చుట్టుపక్కల ప్రాంతాల వారి ఇబ్బందులను తొలగిస్తూ ఉండేవారు. ఒకరోజు కొండారెడ్డి వీరి దగ్గరకు వచ్చి అక్కదేవతల కొండలో ఉండే నిధి ఎక్కడుందో అంజనమేసి తెలుసుకోమని ప్రాధేయపడ్డాడు. సిద్దులయ్య, తిరుమలయ్య కొండారెడ్డి కలసి అమావాస్య రోజు అక్కదేవతల గుడికి చేరుకున్నారు. అంజనం వేశారు. సిద్దులయ్య మంత్రాలు చదువుతున్నాడు. తిరుమలయ్య అంజనంలోకి చూస్తున్నాడు. కొండారెడ్డి వేట కొడవలితో చుట్టూ కాపలా కాస్తున్నాడు. నిధి ఎలా బయటకి వస్తుంది తల్లీ అని సిద్దులయ్య పదేపదే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రశ్నిస్తున్నాడు. నరబలి కావాలి రా అంటూ తిరుమలయ్య తలెత్తి చెప్పగానే కొండారెడ్డి క్షణం ఆలస్యం చేయకుండా వేట కొడవలితో తిరుమలయ్య తలను నరికేశాడు. అక్కడే ఉన్న చింత మానుకొమ్మలకు సిద్ధులయ్య శవం ఊగుతూ కనిపించింది . మంత్రాలను తప్పుగా వాడినందుకు సిద్ధులయ్యే ఉరివేసుకున్నాడని, కొండారెడ్డి చంపి ఉంటాడని, అక్కదేవతల ఆగ్రహానికి గురయ్యాడని, మంత్రాలు వికటించి మరణించాడని రకరకాలుగా జనం మాట్లాడుకుంటున్నారు. అసలు జరిగిందేమిటో ఎవరికి తెలియదు. కొండారెడ్డి మాత్రం ధనవంతుడైపోయాడు. ఆ చుట్టుపక్కల అంజనం వేసి చెప్పేవారే లేకుండా పోయారు.

**ముడుపు కొయ్య**:- ఈ కథలో మగాడి మోసానికి గురైన స్త్రీ నిస్సహాయత మరియు కరువు కాలం లో రైతు నిస్సహాయత అనే రెండు అంశాలు ఇతివృత్తంగా కనిపిస్తాయి. వెంకటరెడ్డి కూతురు మంజులమ్మ. పుట్టగానే తల్లి మరణించింది. అప్పటినుండి వెంకటరెడ్డి కుటుంబానికి అన్నీ కష్టాలే. వానలు లేక చూస్తుండగానే పంటలు ఎండిపోయాయి. ఎన్ని బోర్లు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. కరువు ముంచేసింది. లక్ష రూపాయలు అప్పు మిగిలింది. ఒకసారి రెండు ఎకరాలు మరొకసారి రెండు ఎకరాలు అన్ని కొంతవరకు అప్పులు తీర్చుకోగలిగాడు. మంజులమ్మను తన చెల్లెలు దగ్గర ఉంచి పెంచడానికి కొంత డబ్బు ఇచ్చాడు. అప్పులు పూర్తిగా తీరకపోవడంతో అదే ఆలోచనలతో నిద్రలోనే పోయాడు . తల్లి లేని పిల్ల ఇప్పుడు తండ్రి లేని పిల్ల కూడా అయింది. అత్తమామలు ఉన్న భూమిని అంతా అమ్మి అప్పులు తీర్చారు. ఇప్పుడు మంజులమ్మ పూర్తి బాధ్యత లక్ష్మమ్మ కుటుంబంపై పడింది. పెళ్లీడుకొచ్చిన మంజులమ్మకు ఎన్ని సంబంధాలు చూసిన చివరికి కట్నాల దగ్గర ఆగిపోతున్నాయి. చివరికి ప్రేమ ప్రేమ అంటూ తన వెంట పడుతున్న బాలిరెడ్డిని నమ్మి మోసపోయింది. తనకు ఒక తోడు, నీడ, బిడ్డ కావాలని కోరుకుంది. అవన్నీ కావాలంటే తాను తల్లి కావాలి అని ఆలోచిస్తూ ఉండగా గంగమ్మ గుడి దగ్గర నుండి భక్తి పూరితమైన పాట పాడుతూ ఉన్న ఓ గొంతు వినిపించింది. తన బాధ కొంతైనా తగ్గుతుందని గుడి దగ్గరకు బయలుదేరి వచ్చి పాట పాడుతున్న సంజీవుడ్ని చూసి ఒక నిర్ణయం తీసుకుంది. తన కోరికలను తీర్చమంటూ దేవాలయానికి ఎదురుగా పాతిన ఎండిన పొడవైన గుంజకు ముడుపు కట్టింది. సంజీవుడితో మాట కలిపి తన ఇంటికి తీసుకెళ్లి కడుపునిండా భోజనం పెట్టింది. తాను బాలిరెడ్డి చేతిలో ఎలా మోసపోయింది అతనికి చెప్పింది. తనకు జాతితో సంబంధం లేదని తనకు ఒక మంచి జీవితాన్ని ఇవ్వమని ప్రాధేయపడి అడిగింది. సంజీవుడు ఒప్పుకోవడంతో ఇద్దరూ కలిసి ఆ ఊరిని వదిలి వెళ్ళిపోయారు. కొంతకాలానికి సంజీవుడు కూడా మంజులమ్మను మోసం చేసి ఎటో వెళ్లిపోయాడు. మంజులమ్మ కుమిలిపోయింది. ఇద్దరు మగాళ్లచే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మోసగించబడిన మంచులమ్మ ఏం చేయాలో అర్థంకాని నిస్సహాయ స్థితికి చేరుకుంది. ఇన్నాళ్లకు గంగమ్మ తల్లి చల్లని చూపులు పడేలా ఎదురుగా నాటిన ఎండిన వొడపైన గుంజ ముడుపు కొయ్య చిగురించింది.

**కొలిమ్మాను**:- ఫ్యాక్షన్ వల్ల సామాన్యుల జీవితాలు ఎలా ఇబ్బందులు పడతాయి అన్నదే ఈ కథలోని ఇతివృత్తం. పెద్దన్న ఊర్లో మంచి పేరు, గౌరవం, అభిమానం సంపాదించుకున్న వ్యక్తి. సీజన్ను బట్టి దొరికే అన్ని రకాల పండ్లు రైల్వే బోగీలో అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఒకరోజు రైలులోకి స్క్వాడ్ ఎక్కుతున్నారని తెలిసి స్టేషన్ వైపు కాకుండా మరో ప్రక్క దిగడానికి ప్రయత్నించగా కాలు పట్టి సరిగా నడవలేక కింద పడిపోయాడు. అప్పటినుండి కర్ర సాయంతో మాత్రమే నడవగలిగేవాడు. భార్య పనులకు పోయి కుటుంబాన్ని పోషిస్తుంది. కొడుకు పదవ తరగతి ఫెయిల్ అయ్యాడు. తనకు కొలిమి పని బాగా వచ్చు కాబట్టి చార్లీ దగ్గర కొంత డబ్బు అప్పు తీసుకుని గ్యాంగ్ మెన్ల సహాయంతో కొలిమి పని ప్రారంభించాడు. కొడుకుకూడా తనకు సాయంగా ఉండడంతో పని బాగా జరుగుతోంది. ఒకరోజు అంకిరెడ్డి మనుషులు సిద్ధారెడ్డిని సరిగ్గా కొలిమ్మాను దగ్గరే నరికారు. ప్రత్యక్ష సాక్షులుగా శివుడు అంజి గారి పేర్లు నమోదు చేశారు పోలీసులు. కోర్టుకు హాజరై అంకిరెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలి. అలా జరిగితే అంకిరెడ్డి మనుషులు తమ కుటుంబాన్ని వదలరని తెలిసి బాగా ఆలోచించి తిరుపతికి వెళ్ళిపోయాడు. అక్కడే హోటల్లో పని చేస్తూ నెల తర్వాత జీతం తీసుకుని ఇంటికొచ్చాడు. అంజి గాడి ద్వారా కేసు రాజీ అయిందని తెలుసుకున్నాడు. మళ్లీ కొలిమి పని ప్రారంభించాడు. కొలిమ్మాను పక్కనే తల్లికి టిఫిన్ సెంటర్ పెట్టించాడు. బీడీలు, సిగరెట్లతో పాటు సాయంత్రం బజ్జీలు, వడలు  అమ్మడం ప్రారంభించాడు. రైల్వే క్వార్టర్స్ రావడంతో కిరాణా షాపు, ఫాన్సీ స్టోర్ కూడా పెట్టుకున్నాడు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగుపడింది. బ్యాంకు లోను తిరిపోతూ ఉంది కొలిమ్మాను వేప చెట్టు కొమ్మలు ఎత్తుకు ఎదిగినట్లుగా  శివుడి జీవితం రోజురోజుకీ అభివృద్ధి చెందుతూ ఉంది.

**వెనుకటి కాలం కాదు**:- ప్రకృతి ఒడిలో పచ్చగా బ్రతుకుతూ మోసం అంటే తెలియని కొండ జాతి వారి జీవిత విశేషాలే ఈ కథలో ఇతివృత్తం. ప్రకృతి పరవళ్ళు తొక్కే నల్లమల అటవీ ప్రాంతంలో చెంచు గూడెం లోని చెంచు జాతికి చెందిన కొండ దొర సాంబయ్య. ఒకరోజు ఒక ప్రభుత్వ అధికారి గూడానికి వచ్చి, కొండ తేనె తపసి చెట్ల జిగురు పట్టణానికి తీసుకువచ్చి నాణ్యమైనదని కాగితం పొందితే మీ జీవితాలు మారుతాయని ఓ అడ్రస్ ఇచ్చి వెళ్ళాడు. పట్నం జనాలపై సాంబయ్యకు అస్సలు నమ్మకం లేదు. కానీ ఇంట్లో ఆడోళ్ళ పోరు పడలేక పట్టణానికి బయలుదేరాడు. సీసాలలో కల్తీకల్లు ఉందేమో అన్న అనుమానంతో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బస్ కండక్టర్ సాంబయ్యను తర్వాత స్టేజిలోనే దించేశాడు. సాంబయ్య కు ఏం చేయాలో అర్థం కాలేదు. బాగా ఆలోచించి ముందు ఎలాగైనా ఈ బరువు దించుకోవాలని తేనె సీసాలు అమ్మడం ప్రారంభించాడు. ఇంతలో ట్రాఫిక్ పోలీసు వచ్చి ఇక్కడ అమ్మడానికి వీలు లేదని బెదిరించి నాలుగు తేన సీసాలు తీసుకెళ్లాడు.. వ్యాపారం బాగా జరుగుతుంది. ఇంతలో మరో జీపులో సేల్స్ టాక్స్ ఆఫీసర్ వచ్చి తన దగ్గర ఉన్న డబ్బంతా తీసుకుని నాలుగు తేన సీసాలు తీసుకుపోయాడు. తిరిగి తన గూడెంకు వెళ్లడానికి చార్జీలకు చిల్లర కూడా లేకుండా పోయింది. ఉన్న తేనె సీసాలు అమ్ముకొని ఎలాగైనా గూడెంకు వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాడు. వ్యాపారం బాగా జరుగుతూనే ఉంది. ఇంతలో డ్రగ్ ఇన్స్పెక్టర్ వచ్చాడు. ఎంత బతిమలాడినా వదలకుండా సాంబయ్యను జీపులో ఎక్కించుకుని తీసుకువెళ్లి కేసు పెట్టాడు. పోలీసులు జైల్లో వేసి లాఠీలతో కొట్టారు. రెండు రోజుల తర్వాత సాంబయ్య ను వదిలిపెట్టారు. వాళ్లని వీళ్ళని అడిగి లారీ ఎక్కి చివరికి తన గూడానికి చేరుకున్నాడు. సాంబయ్య పరిస్థితి చూసి కొడుకు శివన్న భార్య ఎంతో ఆందోళన పడ్డారు. ఏమైందని అడిగారు. ఏం చెప్పి చచ్చేది.. పట్నంలో అంతా దొంగ నాయాళ్ళు ఉండారు. మంచితనం లేదు. అంతా మోసం. దుడ్లు కనబడితే దోచుకుంటున్నారు. కాలం మారిపోయింది. అడవిలో జంతువులు వాటి జోలికి వెళితేనే ఏమైనా చేస్తాయి. కానీ పట్టం మనుషులు మనలాంటి వాళ్లను చూస్తే చాలు డబ్బు కోసం జైల్లో వేసి చావగొడుతున్నారని గూడెం వాళ్ళందరికీ చెప్పి ఏడ్చాడు. ఇక ఎప్పుడూ తమ గూడెం వాళ్ళు ఎవరూ పట్నం వెళ్లకూడదు అని నిర్ణయించుకున్నారు. అడవి తల్లి చల్లగా దీవిస్తూ ఉండగా క్రమక్రమంగా సాంబయ్య కోలుకున్నాడు. ఇప్పటికీ అప్పుడప్పుడు నిద్రలో పట్నం కలవచ్చి ఉలిక్కి పడుతూనే ఉన్నాడు.

**వూరిని మర్చిపోగాకు రబ్బీ** :- ప్రతి మనిషికి తల్లి ఎంత గొప్పో ఉన్న ఊరు కూడా అంతే గొప్ప. అందుకే ఉన్న ఊరును కన్నతల్లితో సమానం అంటారు. అలాంటి ఊరి అభివృద్ధికి అనుక్షణం పాటుపడాలనేది ఈ కథలోని ఇతివృత్తం. రచయిత ఊరు సింహాద్రిపురం. అచ్చం ప్రకృతి గీసిన వర్ణ చిత్రంలా ఉంటుంది. రచయిత తండ్రి నేలను నమ్ముకున్న రైతు. అనుక్షణం తన ఊరిని అన్ని విధాల అభివృద్ధి చేయాలని చూస్తూనే మరోవైపు కొడుకుని బాగా చదివించుకుంటున్నాడు. మట్టి మీద నడవడం మొదలు మట్టిలో కలవడం వరకు మధ్యలో ఉండేదే జీవితం అని నమ్మే వ్యక్తి. తమ గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఆసుపత్రి, బస్టాండు కట్టడానికి భూమి కోసం వీరయ్య తాతని కలిశాడు. భూమిని దానంగా ఇవ్వడానికి వీరయ్య తాత ఒప్పుకున్నా అతని పెద్ద కొడుకు వారి భూమిని దానంగా ఇవ్వడానికి ఒప్పుకోకపోవడంతో రచయిత తండ్రి తన 12 ఎకరాల భూమిని అమ్మి వీరయ్య తాత భూమిని కొని ఆసుపత్రి, బస్టాండు కట్టించాడు. ఊరిలో ఉన్నా లేనట్లు అనిపించే చెరువుకు గట్టు నిర్మాణం, కాలవల నిర్మాణం, పూడిక తీయించడం వంటి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పనులన్నీ గ్రామస్తులందరితో కలిసి చేసి చెరువుకు ఒక రూపాన్ని తీసుకువచ్చేలా చేయడంతో వర్షాలు పడి, చెరువు నిండి,పంటలు పండాయి. ఒరే అబ్బీ బాగా చదువు. గవర్నమెంటు ఉద్యోగం రావాలా. మనకు ఆస్తులంటూ ఏమీ లేవు. నీ మీదే నా ఆశ. మంచి పేరు తెచ్చుకో. ఊరిని మర్చిపోగాకు అని రచయిత తండ్రి ఎప్పుడు చెబుతూనే ఉండేవాడు. రచయిత పెరిగేకొద్దీ వానలు తగ్గి కరువు పెరిగింది. తన చదువు కోసం పొలం, ఎడ్లు, ఇల్లు అమ్మేయడంతో పాటు అప్పులు చేయాల్సి వచ్చింది. దీనస్థితిలో ఉన్న తండ్రిని చూసి రచయిత ఎంతో బాధపడ్డాడు. తండ్రి ఓదార్పుతో ధైర్యం తెచ్చుకుని తిరిగి చదువుకోవడం మొదలుపెట్టాడు. కొడుకు చేతిలో పచ్చింకు పెన్ను ఉండే ఉద్యోగంలో చేరి ఎందరికో సహాయం చేయాలని కలలు కన్న రచయిత తండ్రి గుండెపోటుతో మరణించాడు. తన కోసం, తన  చదువుకోసం, ఊరు కోసం అన్నీ త్యాగం చేసిన తండ్రిని తలుచుకొని రచయిత ఎంతగానో కుమిలిపోయాడు. తండ్రి కోరుకున్నట్లే మంచి ఉద్యోగం సంపాదించాడు. తండ్రి అమ్మినవన్నీ రచయిత తిరిగి కొన్నాడు. వాటిని ఆనందంగా అనుభవించడానికి తండ్రి లేడు. "వూరిని మర్చిపోగాకు రబ్బీ" అన్న తండ్రి మాటను గుర్తుపెట్టుకుని రచయిత తన గ్రామానికి బదిలీపై వచ్చి తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి పూనుకున్నాడు.

**పొద్దు పుట్టింది** :- ఈ కథలోని ఇతివృత్తం కుల వివక్షత. అగ్రరానికి కొట్టాల పల్లెకు మధ్యలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడు నాయుడు. అన్ని కులాల పిల్లల పేర్లు కలిపి రాసిన ఒప్పుకోలేనంత కుల వివక్షత ఈ ప్రాంతంలో ఉంది. కానీ అగ్రకులాల వారికి నిమ్న కులాల వారికి కలిపి అక్కడున్నది ఒక్కటే బడి. దిగువ కొట్టాల పల్లె నుండి వచ్చే పిల్లల్ని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. అసలు వారికి శుభ్రత అంటే తెలియదు. అలాంటి కొట్టాల పల్లె నుండి ఒకరోజు  ఆంజనేయులు తన కొడుకు కొండయ్యను బడిలో చేర్పించడానికి తీసుకుని వచ్చాడు. వాళ్ల శుభ్రతను, పద్ధతిని చూసి వీళ్లలో ఇంత మర్యాద కూడా ఉందా అని ఆశ్చర్యపోయాడు. ఎండాకాలంలో అగ్రహారంలో నీటి చుక్క లేకుండా బావులన్నీ ఎండిపోయాయి. కొట్టాల పల్లె నుండి పైపులైను ద్వారా నీటి సరఫరా అయ్యేలా చేసుకోవాలనుకున్నారు. ఆ పనికి సంబంధించిన కాంట్రాక్టు సర్పంచి తమ్ముడు నాగిరెడ్డికి ఇచ్చారు. ప్రభుత్వం బడిలో మధ్యాహ్నం పిల్లలకు భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించింది. దీన్ని డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇవ్వాలని ఎమ్మార్వో ప్రకటించారు. గ్రూపు సభ్యుల నంబర్లు అన్నీ రాసి డ్రా తీస్తే కొట్టాలపల్లికి చెందిన ఆంజనేయులు భార్య లక్ష్మి పేరు వచ్చింది. ఆంజనేయులు అతని భార్య లక్ష్మి ఇద్దరు కలిసి ఎంతో శుభ్రంగా రుచికరమైన భోజనాన్ని పిల్లలకు వండి పెడుతున్నారు. మూడు రోజులపాటు పిల్లలంతా చాలా ఆనందంగా తిన్నారు. కానీ తర్వాత రోజు నుండి సమస్య మొదలైంది. అగ్రహారం పిల్లలు తినకుండా వెళ్లడం మొదలుపెట్టారు. ఎందుకు అంటే అమ్మానాన్నలు అంటుకూడు తినొద్దన్నారని చెప్పారు. అంటుకూడు అనడానికి కారణం దిగువ కొట్టాలకు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(3), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చెందిన లక్ష్మీ వంట చేయడమే. ఊరి పెద్దలతో మాట్లాడినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ విషయాన్ని సర్పంచి కూడా సమర్ధించడంతో ఏం చేయాలో అర్థం కాలేదు. ఎలాగోలా సర్దుకోపొమ్మని సర్పంచి చెప్పడంతో బాగా ఆలోచించి సమస్యను రాజకీయానికి ముడిపెట్టి గురిచేసి కొట్టాడు. మళ్లీ మూడు నెలల్లో రాబోయే సర్పంచ్ ఎన్నికలను గుర్తు చేశాడు. జరగబోయేది ఏమిటో గ్రహించిన సర్పంచ్ నేనే అందరికీ సర్ది చెప్తానని చెప్పాడు. మరుసటి రోజు బడి దగ్గరికి ఎమ్మార్వో, ఎండీవో, ఎంఈఓ ముగ్గురు వచ్చారు. సర్పంచిని, పెద్దిరెడ్డిని పిలిపించారు. ఊరి విషయాలతో పాటు బడి గురించి అడిగి తెలుసుకున్నారు. మన భూముల్లో విత్తనం వేసే దగ్గర నుండి గాదెలు నింపే వరకు కష్టపడేది వాళ్ళు. అప్పుడు లేని అంటూ వండి పెట్టేటప్పుడు ఎందుకు ఉంటుంది అంటూ ఎండిఓ గట్టిగా మందలించాడు. ఇలా అయితే ప్రభుత్వం మీ ఊరుకు ఎలాంటి సదుపాయాలు కల్పించదు. పెద్ద పనులన్నీ మీరే చేసుకుంటున్నారు. చిన్నచిన్న పైన వాళ్లను కూడా చేయనివ్వండి. ప్రతి విషయాన్ని రాజకీయం చేయవద్దని ఎంఈఓ చెప్పాడు. ఆరోజు పిల్లలతో పాటు అందరూ అక్కడే భోజనం చేసి వెళ్లిపోయారు. ఈ మార్పు ఎంత కాలం ఉంటుందో తెలియదు. కానీ కులం అనే వ్యాధికి చికిత్స మొదలైంది. నయం కావడానికి సమయం పడుతుందని మనసులో ఎంతో సంతోషపడ్డాడు.

**నీడలు**:- వ్యక్తుల మానసిక స్థితిని, వారి ఊహలను కాలానికి అతీతంగా ముందుకు నడిపించేదిగా నీడలు కథలోని ఇతివృత్తం ఉంటుంది. పొలంలో విత్తనం వేయకపోతే ప్రకృతి దానిని పిచ్చి మొక్కలతో నింపేస్తుంది అనేది ఎంత వాస్తవమో  అలాగే మనిషి కూడా మనసును మంచి ఆలోచనలతో నింపకపోతే చెడు ఆలోచనలు పెరుగుతాయి అనేది అంతే వాస్తవం. ప్రకృతి ప్రసాదించే అన్ని సంపదలు అందరికీ సమానంగా చెందాలనేది ప్రకృతి నియమం. కానీ కొందరు స్వార్ధపరులు దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. సృష్టిలోని ప్రతి జీవి బతకడానికే కాదు మరణించడానికి కూడా ఏదో ఒక రకంగా పోరాటం చేస్తూనే ఉంది. ఈ కథలో రెండు నీడలు తమ జీవితాలను గురించి మూడవ నీడకు వివరిస్తున్నాయి. వీరిలో మొదటి నీడ కార్వేటి నగరం జమీందారు రాజసింహ. తాతల కాలం నుండి వందల ఎకరాల భూమి వీరి గుప్పిట్లో ఉంది. అదంతా నీతిగా సంపాదించింది కాదు. ఆ భూమిని అంతా పేదలకు పంచాలా వద్దా అనే ఆలోచనతోనే మంచంపట్టాడు. ఇలాంటి సమయంలోనే అయిన వారెవరు కానీ వారు ఎవరు తెలిసింది. ఆస్తికోసం కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. కుటుంబం రెండు  ముక్కలైంది. చివరికి ఆ దిగులుతో పాటు నర్సు చేసిన పొరపాటు వల్ల గుండె ఆగి మరణించాడు. పిల్లలు ఆస్తి కోసం కోర్టు ఎక్కారు. రెండవ నీడ బాలస్వామి. సచివాలయంలో అటెండర్. వయసులో చిన్నవాడే కానీ అవినీతి సంపాదనలో ఎంతో పెద్దవాడు. అంతా దొంగ సంపాదనే. ఎవడు ఒకడి కడుపు కొట్టి సంపాదించిందే. బ్రతకడానికి ఎన్నెన్నో పాపాలు చేశాడు చివరికి ఆస్తికోసం కడుపున పుట్టిన బిడ్డలే చంపేశారు.  రాజసింహ బాలస్వామి తమ

జీవితంలో తప్పుడు మార్గంలో ఆస్తులను ఎలా సంపాదించారో మాన్వి నీడకు తెలియజేశారు. తప్పని తెలిసిన తప్పక పిల్లలు బాగా బ్రతకాలని అన్యాయంగా కూడబెట్టిన ఆస్తులను గురించి చెప్పుకున్నారు. చివరికి ఆ ఆస్తుల కోసం పిల్లలే తమ ప్రాణాలు పోవడానికి ఎలా కారణమయ్యారో వివరించారు. అందుకే అవసరమైనంత సంపద మన దగ్గర ఉంటే అది మనల్ని కాపాడుతుంది. అవసరాలకు మించిన సంపద మన దగ్గర ఉంటే దాన్ని మనం కాపాడాల్సి వస్తుందని పెద్దలు అంటారు.

**ముగింపు**:- వేంపల్లి గంగాధర్ గారి కథలు ముక్కుసూటిగా ఉంటాయి అని చెప్పడానికి ప్రత్యక్ష నిదర్శనం దేవరశిల కథా సంకలనం. కథ ప్రారంభమై ముగిసే వరకు ఎక్కడ అనవసర అంశాలు కనిపించవు. ఈయన కథల్లో ముఖ్యంగా రాయలసీమ సామాన్య జనం దర్శనమిస్తారు. గల్ఫ్ దేశాలకు వెళ్లి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలలుకనే యువకులు, ఆదరణ కోల్పోయిన కులవృత్తులు, ఖనిజాలు కనుగొనబడిన గ్రామాలలో నివసించే ప్రజల ఆందోళనతో నిండిన బ్రతుకులు, ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరించే ప్రభుత్వ ధోరణులు, కొత్త ప్రాజెక్టులకు నరబలులిచ్చే మూఢవిశ్వాసాలు, ఎలాంటి ప్రోత్సాహం లేక అంతరించిపోతున్న చేతివృత్తులు, రాయలసీమలో ప్రత్యేకమైన ఫ్యాక్షన్ కొట్లాటల్లో తమ ప్రమేయం లేకుండానే ఇరుక్కుని సామాన్య ప్రజలు వంటి అంశాలు కనిపిస్తాయి. ఈయన కథల్లో శోభకు గురవుతున్న గ్రామీణ జీవనం కనిపిస్తుంది. దానితోపాటు అందరి క్షేమాన్ని కోరే దైవత్వము కనిపిస్తుంది.

**ఆధార గ్రంథాలు** :-

1. కథా శిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య

2. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి

3. తెలుగు కథలు - కథన రీతులు - సింగమనేని నారాయణ

4. తెలుగు కథ వికాసం - పాలగుమ్మి పద్మరాజు

5. తెలుగు కథ నాడు,నేడు - కోడూరు శ్రీరామమూర్తి

6. దేవర శిల కథలు - వేంపల్లి గంగాధర్